NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 27-1-2025

03



## వైభవోపేతంగా గణతంత్ర దినోత్సవ సంబరం

**మునగనూరులోని 1 ,14 ,15వ వార్డులలోని పలు శంకుస్థాపనలు**



చెన్నూరి అన్వేషి, బ్యూరో చీఫ్ నీలగిరివార్త

మునగనూరులోని 1వ వార్డు, 14 వ వార్డు, మరియు 15వ వార్డులలోని పలు ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపన కార్యక్రమాల్లోఅదే క్రమంలో మునగనూరులోని వివిధ కాలనీలు మరియు తదితర ప్రాంతాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలలో స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, వివిధ కాలనీల అధ్యక్షులు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై ఉద్రిక్తత

**బీఆర్ఎస్, బీజేపీపార్టీల మహా ధర్నా నిర్వహణ నేపథ్యం**



బ్యూరో చీఫ్ నీలగిరివార్త

యాదాద్రి జిల్లా భువనగిరిలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సంయక్తంగా మహా ధర్నా చేపట్టాయి. హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారిపై ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ రైతులతో రాస్తారోకో నిర్వహించాయి.ఆర్ఆర్ఆర్ బాధితులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. దీంతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో రైతులు, పోలీసుల మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.

## ఉత్తమ ఎంపీడీఓ అవార్డు అందుకున్న నాసర్ రెడ్డి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 26.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ప్రకాశం జిల్లా కలెక్టర్ త మీ మ్ అన్సా రి యా మరియు జిల్లా అధికారుల చేతులమీదుగా పెద్ద దోర్నాల ఉత్తమ ఎంపీడీఓ గా అవార్డు అందుకున్న నాసర్ రెడ్డి తో పాటు జిల్లాల లో నలుగురు ఎంపీడీఓ లకు అవార్డు రాగా, అందులో పెద్దదోర్నాల ఎంపీడీఓ నాసర్ రెడ్డి కి ఉత్తమ ఎంపీడీఓ గా అవార్డు వచ్చినందుకు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండల ప్రజలు, అన్ని పార్టీల నాయకులు అభివందనాలు( కృతజ్ఞతలు) తెలిపారు.

## సురేష్ కుమార్‌కు ఉత్తమ సర్వేయర్ అవార్డు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 26.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ త మీ మ్ అన్సారీయా మరియు జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ పెద్ద దోర్నాల మండల సర్వేయర్ గా అందుకున్న దోర్నాల మండల సర్వే య ర్ సురేష్ కుమార్ కు కార్యాలయ సిబ్బంది, మండల ప్రజలు అభివందనాలు ( కృతజ్ఞతలు) తెలిపారు.

## మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవం



బాపట్ల నీలగిరి వార్త జనవరి 26 :

బాపట్ల పట్టణం డ్రైవర్స్ కాలనీలో ఉన్న మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా బండ్రేడ్డి రజని పాల్గొని జెండా ఎగరవేశారు.విద్యార్థులలు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.భారతదేశ గొప్పతనం గురించి వివరించారు. విద్యార్థులందరు దేశ భక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మార్కాపురం, జనవరి 26,నీలగిరి వార్త :

స్థానిక మార్కాపురం పట్టణం నెహ్రూబజారు నందు గల కమలా జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కమల విద్యాసంస్థల కరస్పాండెంట్ వైస్ చైర్మన్ పెను గొండ పవన్ కుమార్ హాజరయ్యారు. ముందుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేసు సుధాకర్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.. పవన్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాగం పట్ల అవగాహనా కలిగి ఉండాలని రాజ్యాంగాన్ని గౌరవించాలని , భావి భారత పౌరులుగా ఎదగాలని దేశానికీ రాష్ట్రానికి,మన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్రం రాక పూర్వం మన దేశంలో ప్రజలు ఎదుర్కొన్న జటిలమైన సమస్యలను, కట్టు బానిసలుగా మనలను చూసే తీరు చక్కటి ఉదాహరణలతో వివరించారు. ఇక మనకు స్వాతంత్రం అనివార్యం అని భావించిన మన పెద్దలు జాతీయ నాయకులు, మేధావి వర్గం ఒక తాటి పైకి వచ్చి హింసావాదులు, అహింసావాదులు, న్యాయ కోవిధులు, పత్రికా సంపాదకులు ఐకమత్యంతో పోరాడి స్వాతంత్రం 1947 ఆగష్టు 15 న సాధించారు. మన పరిపాలన కోసం అన్ని సామాజిక వర్గాలు అభివృద్ధి చెందాలని, ఫలాలు సమానంగా దక్కాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేత్రత్వంలో కమిటీ ద్వారా రాజ్యాంగం రచించారు. జనవరి 26 1950 జనవరి 26 నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చిందని తెలిపారు.స్వాతంత్ర దినోత్సవం రోజున జెండాను కింది నుంచి పైకి ఎగురావేస్తామనీ, గణతంత్ర దినోత్సవం రోజున జెండా పైన ఉంటుందని దానిని విప్పటం జరుగుతుందని తేడా ను గమనించలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ బద్వేలి వెంకట శేషులు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవానికి, గణతంత్ర దినోత్సవానికి తేడాను చెపుతూ విద్యార్థులు పదో తరగతి పాస్ అయ్యాము అంటే స్వాతంత్రం వచ్చిందని, స్వేచ్ఛగా తిరుగుతుంటారు.కానీ గణతంత్ర దినోత్సవం అంటే పరిపాలన, అభివృద్ధి అని అంటే ఇంటర్ విద్య మీ బంగారు భవిషత్ ను నిర్దేశిస్తుందని ఒక పక్కా ప్లాన్ తో చదువుకుని మీరు ఎదగాలని, మీరు ఎదిగితే కుటుంబం, కళాశాల, మీ ఊరు అందరికి గర్వకారణం అని పేర్కొన్నారు. అర్థశాస్త్రం లెక్చరర్ సింగెపోగు శ్యాం బాబు మాట్లాడుతూ మన రాజ్యాంగం రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వలననే ఈ రోజు వివక్షలకు తావు లేకుండా అన్ని రంగాలలో అన్ని సామజికవర్గాలకు అభివృద్ధిఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల ఆఫీస్ ఇన్ ఛార్జ్ కల్లూరి వెంకటేశ్వర్లు





మాట్లాడుతూ పెద్దలు స్వాతంత్రం సాధించటానికి, తెల్ల వాళ్లకు మన దేశం దాసోహం కావటానికి ఐకమత్యమే రెండింటికి కారణమన్నారు. అసమానతలు లేని సమాజం కోసమే రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నామని ఆ ఫలాలు అందరికి సమానంగా అందాలని అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలని ఐకమత్యంతో ముందుకెళ్లాలని సూచించారు. ప్రపంచంలో భారతదేశం నంబర్ వన్ గా ఉండేలా అందరం పాటుపడాలని తెలిపారు. ఒక వ్యక్తి, ఒక కుటుంబం, ఒక గ్రామం, ఒక జిల్లా, ఒక రాష్ట్రం, ఒక దేశం అభివృద్ధి అభివృద్ధి చెందాలంటే ఆది కేవలం విద్య వలననే సాధ్యం అవుతుందని అందరూ బాగా చదువుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్ షేక్ నాగుల, ఇన్ ఛార్జ్ లు సుధాకర్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ పిక్కిలి కొండయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో “ మత “ సాంప్రదాయం ఏంటి..? : డా” పులుగుజ్జు.సురేష్

**ప్రభుత్వ ఉద్యోగులేవుండి..?రాజకీయ నేతల వలె..?**

**జీవో నెంబర్ 888 వైలేషన్ ప్రకారం నిబంధనలు తుంగలో తొక్కి అమలు..?**

**ప్రభుత్వ ఉద్యోగులకు స్థానికంగానే కేటాయింపులు ఎలా..?**

**ఎర్రగొండపాలెంలో దిగజారుడు రాజకీయాలతో రాజ్యాంగానికి తూట్లు..?**

**గణతంత్ర వేడుకలకు మరికొన్ని కార్యాలయాల్లో నిర్వహణ కరువు..?**

**ప్రకాశంజిల్లాలో కొరవడిన ప్రభుత్వ నిఘా యంత్రాంగం..?**

**ప్రభుత్వ పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఈ ఘటన పై చర్యలు తీసుకోండి : డా” పులుగుజ్జు.సురేష్**

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

వ్యాపారం కోసం దేశంలోకి ప్రవేశించి,వనరులు దోచుకోడానికి నిశ్చయించుకొని,దేశంలోని అనైక్యతను ఆసరాగా తీసుకొని ఆంగ్లేయులు భారతదేశం పై పట్టు సాధించారు.'విభజించు పాలించు' అనే విధానం అవలంభించి దేశాన్ని హస్తగతం చేసుకున్నారు.దాదాపు 2 శతాబ్దాలకు పైగా ఆంగ్లేయుల పాలనలో ఉన్న భరతమాతకు సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది.1947 ఆగస్టు 15న స్వాతంత్ర వచ్చినా, 1950వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది.స్వాతంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది.ఇదే రిపబ్లిక్ డే.

**సంపూర్ణ స్వరాజ్య తీర్మానం..!**

వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు.దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు.జలియన్ వాలాబాగ్ ఉదంతం తరువాత ఒక్కసారిగా కళ్లు తెరచిన భారత నేతలు లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు.నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటీషర్లకు గట్టిగా వినిపించారు.అంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న తేదీకి చిరస్థాయి కల్పించాలన్న సదుద్దేశంతో నవభారత నిర్మాతలు రాజ్యాంగ రచన 1949లో పూర్తయినా,మరో రెండు నెలలు ఆగి1950జనవరి26నుంచి దానిని అమల్లోకి తెచ్చారు.

**రాజ్యాంగ రూపకల్పన ఖర్చు ఎంతో తెలుసా..?**

జనవరి 26,1950తో బ్రిటిష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం –1935 రద్దయ్యింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటుచేశారు.దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నికోగా, రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అంబేడ్కర్‌ను నియమించారు. 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది.ఎందుకంటే

గణతంత్ర దినోత్సవ వేడుకలలో మూడు రంగుల జెండాను ఎగరవేసి,ప్రతి మనిషి ఆ జెండా వైపు తలెత్తి సాగౌరవంగా చూస్తూ “ సెల్యూట్ చేయడం” ఆనవాయితీ..అయితే ఎర్రగొండపాలెం ఇరిగేషన్ శాఖలో కొందరు అధికారులకు పక్కాగా హిందూ వాదంతో,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు మేము తగ్గేదేలే అంటూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో “ పసుపు,కుంకుమ,టెంకాయలతో,పూలతో,మహాత్మా గాంధీ చిత్రపటంతో చెనక్కాయలు తిన్నామా..? చెయ్యి కడుక్కున్నామా..? అన్న రీతిలో ఎలా చేయాలో తెలియక..? ఎలా చేస్తే ఏమిటి..? అన్న నిర్లక్ష్య వ్యవహార శైలిలో నిర్వహణ



చేసి సోషల్ మీడియాలలో రాజకీయ నాయకులకు మేము తగ్గేదేలే..? అంటూ ఫోటోలకు ఫోజులిచ్చి మరి పంపుతున్న తీరు పై క్షేత్రస్థాయిలో ప్రభుత్వ విశ్వసనీయ నిఘా విభాగాలు నిద్రపోతున్నాయా..? అనే విధంగా సామాజిక మేధావులు ప్రభుత్వ యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు.జిల్లాలో మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలలో “ గణతంత్ర దినోత్సవం “ వేడుకలను నిర్వహించకపోవడం అనే ఈ ఉదాంతం “ దేశద్రోహం క్రిందకు “ వస్తుందని క్షేత్రస్థాయి అధికారులకు తెలిచే ఉండొచ్చు..? కావున ఇటువంటి మిడిమిడి జ్ఞానంతో ఊగిపోతున్న ప్రభుత్వ ఉద్యోగుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ.. భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలకు తావునివ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూనే..! స్థానికులకే స్థానికంగా ప్రభుత్వ ఉద్యోగాల కేటాయింపులు ఏ ప్రభుత్వ జీవో ఆధారంగా చేస్తున్నారో..? జిల్లా మెజిస్ట్రేట్ అధికారులకు సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు..? చిత్తశుద్ధి ఉంటే..?సామాన్య ప్రజలకు జవాబుదారి తనంగా ప్రభుత్వ పరిపాలన కొనసాగించాలంటూ సామాజిక రాజకీయ మేధావులు,బీర్సా ముండా జాతీయ అవార్డు గ్రహీత డా” పులుగుజ్జు.సురేష్ కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పతాకావిష్కరణ



బ్యూరో చీఫ్ నీలగిరివార్త

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తొలుత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పతాకావిష్కరణ గావించినారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయంలో పతాకావిష్కరణ గావించినారు. అనంతరం కలెక్టరేట్ లో జరిగిన వేడుకలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , ఎస్పీ సింధు శర్మ,లు పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పతాకావిష్కరణ చేశారు. తదుపరి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ సందేశం. అనంతరం రాజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాన్సువాడ బి.సి.హాస్టల్ విద్యార్థినిలచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఆ తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు జ్ఞాపికలను కలెక్టర్ అందజేశారు. సి.ఎం.కప్ క్రీడోత్సవాల నిర్వహణ కోసం విరాళాలు అందించిన సఫల ఫార్మా ఇండస్ట్రీస్ ఎం.డి. పైడి ఎల్లారెడ్డి, గాయత్రి షుగర్స్ ఎం.డి. వేంకటేశ్వర రావు లను సత్కరించారు. అనంతరం సి.ఎం. కప్ క్రీడల్లో విజేతలకు బహుమతి ప్రదానం, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ ఎస్.పి. చైతన్య రెడ్డి, జిల్లా అటవీ అధికారిణి నిఖిత, అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, అధికారులు, పలు శాఖల ఉద్యోగులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర ఎగ్జిక్యూట్ మెంబర్‌గా కమలాపురి శ్రీనివాసులు చిప్స్

నీలగిరి వార్త న్యూస్

తిరుపతి జిల్లా ప్రభుత్వ యూత్ హాస్టల్ మీటింగ్ హాల్ కార్యాలయం కార్యక్రమం పరిధిలో హ్యూమన్ రైట్స్ విభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎగ్జిక్యూట్ మెంబర్గా గా మార్కాపురం టౌన్ లోని భగత్ సింగ్ కాలనీలో నివసిస్తున్న కమలాపురి శ్రీనివాసులును నియమించినట్లు ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరే రంగ సాయి రెడ్డి అడ్వకేట్ ప్రకటించారు .

ఆదివారం మధురే రంగసాయిరెడ్డి మీడియాకు విడుదల చేసిన లేఖలో రాష్ట్ర కమిటీలో పలు కీలకమైన పదవులు ప్రచురించారు ఇందులో భాగంగా రాష్ట్ర హ్యూమన్ రైట్స్ విభాగం లో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ప్రకటించారు ఈ కార్యక్రమంలో కమలాపురి శ్రీనివాసులు ను నియమించినట్లు తెలిపినారు రాష్ట్ర పరిధిలో జరుగుతున్న అవినీతి కార్యకలాపాలపై



మరియు అవినీతి కి పాల్పడుతున్న అధికారులపై ప్రత్యేక నిగాను ఏర్పాటు చేస్తా మ న్నా ర ం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన కమలాపురి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంతటి బాధ్యతను తనపై నమ్మకముతో అప్పగించి రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు లాయర్ మధురే రంగసాయిరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర పరిధిలో అవినీతిని నిర్మూలిం చేందుకు సాయ శక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు తన నియామకానికి సహకరించిన ప్రతి ప్రజా సంకల్ప వేదిక సభ్యు లందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాసరయ్యకు ప్రశంస పత్రం అందజేత



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 26.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నాసరయ్యకు 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా కలెక్టర్ త మి మ్ అన్సారీయా, మరియు జిల్లా అధికారుల చేత మీదుగా ప్ర శంషా పత్రం ఆదివారం అందుకున్న నాసరయ్యకు పెద్ద దోర్నాల ఎస్సై.వి.మహేష్, పెద్ద దోర్నాల పోలీస్ సిబ్బంది, దోర్నాల మండల ప్రజలు, శ్రేయోభిలాషులు అభినందించారు.

## కమలా సి బి ఎస్ ఈ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




మార్కాపురం, జనవరి 26, నీలగిరి వార్త :
స్థానిక కమలా హైస్కూల్ (సీబీఎస్ ఈ ), మార్కాపురం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథులుగా కమలా విద్యా సంస్థల వైస్ చైర్మన్ పి. పవన్ కుమార్ , అకడమిక్ డైరక్టర్ పి.సింధుజ పవన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ పి. పవన్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ విధానాన్ని , ప్రాముఖ్యతను విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ డా౹౹ స్వరూప్ రంజన్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థినీ విద్యార్థులు భారత రాజ్యాంగం పట్ల గౌరవంగా వుంటూ, భారత రాజ్యాంగం గురించి అవగాహన కలిగి వుండాలని సూచించారు. అదేవిధంగా ఈ కార్య క్రమం అధ్యాంతం నడిపించుటలో సహకరించిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలోచాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరగా విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టటంతో కార్యక్రమాన్ని ముగించారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ఆటో యూనియన్ అధ్యక్షుడు చల్లూరి వేణు



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 26
ఎల్కతుర్తి మండల సూరారం గ్రామం ఆటో యూనియన్ యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించగా గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ పిల్లలకి బుక్కులు పెన్నులు పంపిణీ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చల్లూరి వేణు చేతుల మీదుగా విద్యార్థులకు అందించడమైనది ఈ కార్యక్రమంలో సూరారం ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గుండేటి లక్ష్మీనారాయణ వైస్ ప్రెసిడెంట్ కుర్ర వెంకటేష్ కోశాధికారి మోటం చంద్రమౌళి చల్లూరి సాధానందం మహేందర్ వెంకటేష్ సురేష్ రవి పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 26
ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తి కి అనుకూలంగా ప్రజాస్వామ్య పరిరక్షణనే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య జనగాని కిష్టయ్య ముస్కే వెంకటేష్ యాదవ్ ఆడేపు శ్రీవర్ధన్ చిదురాల వెంకటేష్ నాంపల్లి అశోక్ పల్లేపతి మధుకర్.కోరే కార్తీక్ బిట్ల లింగయ్య బెజ్జంకి స్వామి పుట్ట కనుకయ్య నార్ల గిరి వెంకటేష్ రావుల సంపత్ కొమురయ్య ఎడ్ల రఘుతం రెడ్డి అంబిరి శ్రీనివాస్ సుకినే సుధాకర్ వంగ రవి కృష్ణంరాజు కోమ్మిడి లచ్చిరెడ్డి గణేష్ శ్రీనివాస్ బొక్కలపాటి కుమార్ మంతుర్తి తిరుపతి ఏబీవీపీ నాయకులు ముష్కే రాకేష్ యాదవ్. చెంద రామకృష్ణ బీజేవైఎం నాయకులుఎర్రగోళ్ల రాజు యాదవ్ వేల్పుల శ్రీనివాస్ నన్నే బోయిన రాజు కసరబోయిన దయాకర్ రమేష్ బిట్టు మాస్ బొక్కలపాటి సురేందర్ అరవింద్ పాండ్రాల రాజు గద్దం మధుకర్ రెడ్డి బోద పట్ల రాజిరెడ్డి.దాసరి తేజ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా బెస్ట్ బ్యాంకర్ రివార్డ్ అందుకున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ మేనేజర్ సంతోష్ కుమార్ పున్న రివార్డుతో మరింత బాధ్యత పెరిగింది

### దేవరకొండ యూనియన్ బ్యాంక్ ఇండియా మేనేజర్ స్పష్టం



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ గా పనిచేస్తున్న సంతోష్ కుమార్ పున్న కు 67వ, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నలగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఐఏఎస్, నలగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ ఐపీఎస్, చేతుల మీదుగా ఆదివారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా ఉత్తమ బ్యాంకర్ రివార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు తనను మరింత గా బ్యాంకు ఖాతాదారులకు సేవలు అందించేందుకు బాధ్యతను పెంచిందని తెలిపారు. ప్రతి ఉద్యోగి సైతం బ్యాంకు కస్టమర్స్ కు సేవలు అందించి ప్రజల ఖాతాదారుల మన్ననలు పొందాలని ఆయన తెలిపారు. ఇందుకు గాను తనకు రివార్డు రావడానికి సహకరించిన జిల్లా బ్యాంక్ అధికారులతో పాటు బ్యాంకు తోటి ఉద్యోగులు ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్యాంకు ను మరింత లాభసాటిగా తీసుకెళ్లడం కోసం తాను ఈ ఏడాది మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఎమ్మిగనూరు నీలగిరి వార్త ( 26 జనవరి)
గార్లదిన్నె గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు టీచర్ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా %=ఖూళీ% విద్యార్థి సంఘం నాయకులు రఘునాథ్. గ్రామ టిడిపి నాయకులు రాజన్న, రామాంజనేయులు వీరేష్ ఈరన్న హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి ఇప్పటికీ 76 సంవత్సరాలు కావడం సంతోషకరమైనటువంటి విషయమని బ్రిటిష్ బానిసత్వం నుండి మనలను ఎందరో మహనీయులు వారి ప్రాణాలను ఎదురు పెట్టి మనలను బానిసత్వం నుండి విడిపించడం జరిగింది ఈరోజు మనం స్వేచ్ఛగా బదులకు మనకు నచ్చినపనుల కు వెళ్తున్నామంటే ఆ మహనీయులు పెట్టుకున్నటువంటి భిక్ష అని అదేవిధంగా ముఖ్యంగా మన బి ఆర్ అంబేద్కర్ మన తలరాతలను మార్చేసిన దేవుళ్ళ చూస్తాం ఆయన ఆరోజు రాజ్యాంగాన్ని రాయికపోయి ఉంటే ఈరోజు ఇలా మనం స్వతంత్రులుగా ఉండే వారం కాదని హక్కును కోల్పోయే వాళ్ళమని ఆ మహనీయుడు చేసినటువంటి త్యాగఫలమే ఈరోజు మనకు మన తరాలకు బ్రతికే హక్కును కల్పించడం జరిగింది ఆయన ఆరోజు రాజ్యాంగాన్నిరాకుంటే మనము ఈరోజు ఏమైపోయే వాళ్ళము తలుచుకుంటేనే భయం వేస్తుందని వారు అన్నారు అదేవిధంగా విద్యార్థులు అయిన మీరు అదే స్ఫూర్తితో మంచి నడవడికలో నడిచి మహనీయుల ఆశయాలు నెరవేరుస్తూ అటు దేశానికి ఇటు మీరు పుట్టినటువంటి ఊరుకి మంచి పేరు తీసుకుని రావాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామాంజినేయులు నాగేంద్ర శివ బీరప్ప సతీష్ దినకర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు ,కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (26 జనవరి)
కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు ,కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న,ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు డిమాండ్ చేశారు.ఆదివారంనాడు రైతు,కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక పట్టణంలోని ఐ.ఎఫ్.టి యు కార్యాలయం నుండి బైక్ ర్యాలీ ప్రారంభమై షరఫ్ బజార్,తెరుబజార్ నుండి పట్టణ పురవీధుల్లో మీదుగా ర్యాలీ సోమప్ప సర్కిల్ నందు ముగించారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న,ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు మాట్లాడుతూ వరుసగా మూడవసారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక చట్టాలను తీసుకొచ్చి దేశంలోనే రైతులను, కార్మిక రంగాన్ని తీవ్ర సంక్షోభంలో నెట్టివేసిందని అన్నారు. దేశ రైతాంగాన్ని కార్పొరేటికరణ దిశగా మార్చేందుకు మూడు నల చట్టాలను తీసుకువచ్చిందన్నారు. దేశంలోని రైతాంగమంతా ప్రతిఘటించడంతో పార్లమెంటులో ఆ మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ 44 లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ మొదటి నుండి నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని తెలిపారు. తక్షణమే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, రైతు ,కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాబు,రాముడు,నరసింహులు,వెంకటేష్,పెద్దారెడ్డి,నరవారి,రాజు,అశోక్,అంజినయ్యా,వీరంజినేయులు,జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 26.
ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, మండల కేంద్రమైన పెద్ద దోర్నాల లోని శివసదనంలో విలేకరుల సమావేశంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్య యాదవ సంఘం అధ్యక్షులు గుమ్మా. యల్లేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా, పొదిలి మండలం సల్లూరు గ్రామంలో వెంకటేశ్వర్లు యాదవ్ చనిపోతే తన అంత్యక్రియలను సల్లూరు గ్రామస్తులు అడ్డుకోవడం చాలా హీనమైన చర్యని అన్నారు. ఈ సంఘటనపై ఖండిస్తున్నామని అన్నారు. పొదిలి సీఐ, ఎస్సై, తాసిల్దార్ ల అత్యుత్సాహము చర్యల వల్ల ఈ సంఘటనను దేశవ్యాప్తంగా తీసుకెళ్తామని అన్నారు. రేపు కర్మ కార్యక్రమాన్ని సీఐ అడ్డుకుంటే సహించేది లేదని అని అన్నారు. యాదవులంటే సద్ది కట్టుకొని పోతుంటే ఎవరైనా ఆకలితో ఉంటే వారికి ఆ సద్ది ఇచ్చి కడుపు నింపే జాతి అని, శ్రీకృష్ణుడు పుట్టిన జాతి అని అన్నారు. చనిపోయిన వ్యక్తి వంశస్థులే అక్కడ ఉన్న స్మశానానికి స్థలము ఇస్తే అదే స్థలములో అతని అంత్యక్రియలు చేస్తే అడ్డుకుంటారా, దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. ఈ సంఘటనలో అత్యుత్సాహము ప్రదర్శించిన పొదిలి సీఐని డిస్మిస్ చేయాలని, ఎస్సైని, తాసిల్దార్ ల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. యాదవులకు జరిగిన సంఘటనపై బహుజనవాదముగా బీసీ, ఎస్ టి, ఎస్సీలు ఆలోచించాలని అన్నారు. యాదవులు అంటే ఒక ఊరిలో ఉన్నవాళ్లు కాదు, రాష్ట్రం, దేశ మొత్తంలో ఉన్నారు. అవసరమైతే అఖిలేష్ యాదవ్ దగ్గరకు వెళ్లి కొట్లాడుతాం. ఈ సమస్యను ఇంతటితో వదిలిపెట్టమని హెచ్చరించారు. ఈరోజు మాకు జరిగిన సమస్య రేపు మిగతా కులాలకు జరగదని గ్యారెంటీ ఏమిటి అని అన్నారు. రేపు జరగబోయే దిశ దశ కర్మ క్రియ కార్యక్రమాన్ని ఎవరైనా అడ్డుకుంటే యాదవులు, యాదవ సంఘాలతో కలిపి పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



నీలగిరి వార్త ప్రతినిధి
బిఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలు హుస్నాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై హుస్నాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి ఆయన ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. రిపబ్లిక్ డే, జనవరి 26, సందర్భంగా ప్రజలందరికీ బీఆర్ఎస్ పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక స్వయంపాలనను అమలులోకి తెచ్చి, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సర్వసత్తాక, గణతంత్ర దేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అయిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.
రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం, మౌలిక విలువలను అనుసరిస్తూ, స్ఫూర్తిని కొనసాగించేందుకు కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పరాయి పాలనలో మగ్గిన భారత దేశానికి వెలకట్టలేని త్యాగాలతో సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు, తెలంగాణ లోని ప్రతి గడపకూ చేర్చేలా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీ, మహిళలకు సమాన భాగస్వామ్యం దక్కేలా రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ కలలుగన్న సమ సమాజ సాధన కోసం మాజీ సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్‌కి వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు

నీలగిరి వార్త ప్రతినిధి



హుజురాబాద్: గత 30 ఏళ్లుగా పంజాల ప్రతాప్ గౌడ్ వైద్య ఆరోగ్యశాఖలో అందిస్తున్న సేవలకు గాను జిల్లా ఉత్తమ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో వివిధ హోదాలలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించుటలో విశేషంగా కృషి చేసిన పంజాల ప్రతాప్ డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ గా ఉత్తమ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిగా ఎంపిక చేసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పంజాల ప్రతాప్ కి జిల్లాస్థాయి అవార్డు రావడం పట్ల హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ బి చందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ రగోతంరెడ్డి, డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మార్కాపురం అధికారులు





మార్కాపురం , జనవరి 26, నీలగిరి వార్త :
ప్రకాశం జిల్లా నందు 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మరియు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ల చేతుల మీదుగా పలు శాఖలకు చెందిన అధికారులకు ఉత్తమ సేవా అవార్డులను ఆదివారం జరిగిన కార్యక్రమం లో అందజేశారు. ఈ సందర్భంగా మార్కాపురం లో విధులు నిర్వహిస్తున్నటువంటి మార్కాపురం తహశీల్దా%ఇ%ర్ చిరంజీవి , డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అభివృద్ధి అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, రాయవరం పంచాయతీ సెక్రటరీ మోహన్ రావు లు అవార్డు అందుకున్న వారిలో ఉన్నారు.

## ఘనంగా నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 26.
ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఆదివారము 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కిన్నెర శాంతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి, పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ. వి. మహేష్, దోర్నాల వెలుగు కార్యాలయంలో ఏపిఎం దర్శనం పోలయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రిన్సిపాల్ వి. మహాలక్ష్మి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు ఎస్. వి.నారాయణ రెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో సూపరెంటెంట్, భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాలలో చైర్మన్ బట్టు. రమణారెడ్డి, బట్టు.సుధాకర్ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్, దోర్నాల మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు, దోర్నాల గ్రంధాలయంలో గ్రంథ పాలకుడు డి. వెంకటసుబ్బారెడ్డి,ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపించేశారు.

## మందకృష్ణ మాదిగకు ప్రజా వ్యవహారాలు, భాగంలో పద్మశ్రీ అవార్డు పట్ల హర్షం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 26.



మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు అభివందనలు, కృతజ్ఞతలు ఎస్సీ ఎస్టీ హెల్త్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ కందుల. ఇజ్రాయేలు ఆదివారం తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థా పకులు మందకృష్ణ మాదిగ 33 సంవత్సరాలు మాదిగ జాతి అభ్యున్నతికి పోరా టం చేశారు అని తెలిపారు. ఆయన పోరాటం వలన రిజర్వేషన్, వర్గీకరణ కోసం ఉద్యమించారన్నారు. డప్పు కళాకారులకు, శర్మ కళాకారులకు, ఇతం తువు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు, పింఛన్లు తెప్పించిన ఘనత మందకృష్ణ మాదిగ అన్నారు. మాదిగల కోసం అనేక ఉద్యమాలు చేశారని, ప్రజలకు చేసిన సేవలను గుర్తించి మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు సంతోషం తో, ఆనందముతో, కృతజ్ఞతలు, అభివందనాలు కందుల ఇజ్రాయ్ ల్ తెలిపారు.

## చైతన్య ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి జనవరి 26 నీలగిరి వార్త
బాలానగర్ మండల పరిధిలోని గౌతమ్ నగర్ లో శ్రీ చైతన్య ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ వేడుకలలో శ్రీ చైతన్య ఆటో యూనియన్ ప్రెసిడెంట్ దేవరాజ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఆడేపు వేణు వైస్ ప్రెసిడెంట్ శరత్ చైర్మన్ చిట్టిబాబు తదితర ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కూకట్ పల్లి జనవరి 26 నీలగిరి వార్త
ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు కావున భారత దేశ పాలన యొక్క పవిత్ర గ్రంథాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గూడెప్పాడ్ గ్రామంలో పూలమాలవేసి నివాళులర్పించి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం మాజీ ఎంపీటీసీ రమ రాజు మాజీ జెడ్పిటిసి టీంగిలికారి సత్యనారాయణ బీజేవైఎం ని,వర్గ కన్వీనర్ ఊగ సాయికృష్ణ మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్ బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత బూత్ అధ్యక్షులు భయ్యా శ్రీనివాస్ కుక్కల కుమారస్వామి పాయిరాల రాజేందర్ మాచర్ల స్వామి అల్లె మహేందర్ బత్తిని వీరస్వామి లకిడె నాగరాజు భయ్యా మాలగం బలబద్ర సాయిరాం దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ముద్దేర గోపాల్ భయ్యా అఖిల్ గండి సాయి ప్రీతమ్ భయ్యా సతీష్ బొల్లికొండ వెంకటేశ్వర్లు గుండెబోయిన రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి జనవరి 26 నీలగిరి వార్త

బాలానగర్ రాజు కాలనీ సేవాలాల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు జెండా ఆవిష్కరణకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులి శ్రీకాంత్ పటేల్ హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం పులి శ్రీకాంత్ పటేల్ మాట్లాడుతూ ఆటో యూనియన్ కార్మికులు నాయకులు సోదర భావంతో కలిసిమెలిసి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ గౌరవ ముఖ్యమంత్రి తీసుకువచ్చిన నాలుగు పథకాలు అందరికీ అమలయేలా తన వంతు సహాయ సహకారాలు అందచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పుష్పలత యూనియన్ నాయకులు రాజు చాకలి అశోక్ రాజు నాయక్ మోహన్ పూలియా కె కిషన్ నాయక్ కే గౌడ్ నాయక్ ఎం హనుమంతు ఎం ఈశ్వర్ నాయక్ కే లక్ష్మణ్ ఉప్పరి వెంకట్ తిరుపతి కే నారియా ఎం రాజు నాయక్ కే ఫులియా శశి ఎం పీరియా తదితర నాయకులు డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన నడికూడ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్



కూకట్ పల్లి జనవరి 26 నీలగిరి వార్త

గణతంత్ర దినోత్సవ వేడుకలను నడికూడ మండల కేంద్రంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలో జాతీయ జెండాను మండల అధ్యక్షుడు ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుడ్లే మలహాళ్ రావు, నడికుడ మండల యూత్ అధ్యక్షులు అప్పం కుమారస్వామి, గూడపాక ఐలయ్య, ఆవుల సుమన్, బుర్ర సురేందర్, వాంకి రాజయ్య, రాజు, సురేష్, సదానందం, పరశురాం, ఈర్ల చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్ కాలనీలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పి ఎస్ సి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీరాంనగర్ కాలనీ జండా కూడలి వద్ద శేరిలింగంపల్లి పి ఎస్ సి చైర్మన్ అరికేపూడి గాంధీ. కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ పాషా తో పాల్గొని జండా ఆవిష్కరించిన గాంధీ , ఈకార్యక్రమంలో శ్రీరాంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే. శివకుమార్, వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎయిర్టెల్ వెంకటేశ్వరులు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాము,అసోసియేషన్ సభ్యులు ప్రసాదరావు,డా. మల్లేష్,వెంకటరెడ్డి,కే శ్రీనివాస్, చంద్రమౌళి, నర్సింహారెడ్డి, మహేందర్ సింగ్, పాత్రుడు,సాంబశివరావు, రెహ్మాన్, ధనుజేయ్,తిరుపతి యాదవ్,భాస్కర్రావు,రఫీ,మోసిన్,టివి నారాయణ,పాత్రుడు, పుల్లయ్య,ఈశ్వరయ్య,మరియు కాలనీ పెద్దలు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు,అవుదేశ్ నారాయణ, రమేష్,ఓబుల్ రెడ్డి,,మహందర్, ఇంకా కాలనీ వాసులు పాల్గొని ప్రోగ్రామ్ విజయవంతం చేయడం జరిగింది.

## ప్రజా సేవకు పద్మశ్రీ... నీలగిరి వార్త ప్రత్యేక కథనం



కూకట్ పల్లి జనవరి 26 నీలగిరి వార్త

ప్రజాసేవకు పద్మశ్రీ.నలభై ఏళ్ల ప్రజా జీవితం –
ముప్పై ఏళ్ళ సామాజిక ఉద్యమం.
అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత..
ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త.
వికలాంగుల పెన్షన్ల ప్రదాత
వృద్ధులు, వితంతువుల బతుకులకు దిక్కై
తెలంగాణ అమరుల కుటుంబాల భరోసై..
తెల్ల రేషన్ కార్డుదారుల అన్నం మెతుకై..
ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన

మంద కృష్ణ మాదిగ ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా నీలగిరి వార్త ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తుంది.ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని,నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన శ్రీ మంద కృష్ణ మాదిగ గారిని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు ప్రజల తరుపున కృతజ్ఞతలు.ఇది మాదిగలకు , అణగారిన సమాజాన్ని పులకరింపజేసిన ఘట్టం అని చెప్పుకోవచ్చు.

## బంజారాహిల్స్‌లో భారీగా పట్టుబడ్డ కల్తీ నెయ్యి

కూకట్ పల్లి జనవరి 26నీలగిరి వార్త

బంజారాహిల్స్‌లోని ఫ్రైడ్ గి అండ్ కర్డ్ పేరుతో ఉన్న షాప్ లో కల్తీ నెయ్యి తయారవుతుందని జిహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం రావడంతో మెరుపు దాడి చేసి తనకి నిర్వహించారు. దీంతో విస్తృత పోయే కల్తీ పదార్థాలు, ప్రమాదకర రసాయనాలతో నెయ్యి తయారీ చేస్తున్నట్లు గుర్తించారు. భారీ గా కల్తీ నెయ్యితో పాటు తయారీకి ఉపయోగిస్తున్న పదార్థాలను స్వాధీనం చేసుకున్నపోలీసులు. జిహెచ్ఎంసి అధికారులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు వెల్లడించారు.

## సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకున్న కాలనీ వాసులు

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం



హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 26):

హయత్ నగర్ డివిజన్‌లోని వసంత్ నగర్ కాలనీ వాసుల యొక్క సొంత నిధులతో సంక్షేమ సంఘం భవనాన్ని నిర్మించుకున్నారు. కమ్యూనిటీ భవనమ ప్రారంభోత్సవానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీ వాసులు అందరూ ఐక్యమతంతో ఉంటూ భవనాన్ని నిర్మించుకున్నందకు వసంత్ నగర్ కాలనీ వాసులం దరికి పేరు పేరునా అభినందనలు తెలియజేశారు. డివిజన్ నగర శివారులో ఉండటం వల్ల డివిజన్‌లో మౌలిక వస్తువుల కొరత ఉందని అన్నారు. జిహెచ్ఎంసి లో నిధులు లేనప్పటికీ తన సాయ శక్తుల ప్రయత్నించి వసంత్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి కాలనీలో దాదాపు పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహాయ సహకారాలతో డివిజన్‌లో కొన్ని అభివృద్ధి పనులు కూడా చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. వసంత్ నగర్ కాలనీ అభివృద్ధి కోసం, సమస్యల పరిష్కారం కోసం మీకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, కాలనీ అధ్యక్షులు ఎల్లయ్య , సంక్షేమ సంఘం సభ్యులు అశోక్ , చంద్రశేఖర్, ధనుంజయ, శ్రీనివాస్, జంగారెడ్డి, అయ్యప్ప రెడ్డి , వెంకటేశ్వర్లు , శ్రీనివాస్, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ హరీష్ రావు ఎమ్మెల్సీ కవిత నోరు అదుపులో పెట్టుకోవాలి

### గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు..



కూకట్ పల్లి జనవరి 26 నీలగిరి వార్త

గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో బి ఆర్ ఎస్ విఫలం అయిందని కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదు అని నీరుకుళ్ళ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేసిన మంచి పనులు చూసి, ప్రజలు ఆదరించడం వలన కాంగ్రెస్ పార్టీలోకి వలసలు మొదలయ్యాయి అని గతంలో బిఆర్ఎస్ పాలన పది సంవత్సరాలు పాలించినప్పటికీ సంక్షేమ పథకాలు అమలులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని, ప్రజలకు మేలు చేయడంలో సంక్షేమ పథకాల అమలులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులు కేటీఆర్ మంత్రులు హరీష్ రావు ఎమ్మెల్సీ కవితా పూర్తిగా విఫలమయ్యారని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మంచి పనులు చూసి ప్రజల్లో ఆదరణ పెరగడం వల్ల ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ లోకి రావడం జరిగిందని, ప్రజలకు న్యాయం చేయాలని వీరంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కానీ అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పట్ల లేనిపోని నిందలు వేసిన ఆరోపణలు చేసిన ఖబర్దార్ అని ఆయన అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు ఎమ్మెల్సీ కవిత ఖబర్దార్ అంటూ హెచ్చరికలు చేశారు. గత ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగించి తన కుటుంబం కోసమే తన స్వార్థం కోసమే ,తనకు అనుకూలంగా ఉన్న వారి కోసమే పనిచేశారు తప్ప ప్రజల కోసం చేసింది ఏమీ లేదని నీలం రాజు మండిపడ్డారు.

## అధ్యక్షులు ముక్కు రవికుమార్ చేతుల మీదుగా బహుమతి అందజేత

### ఎక్మామిడి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్లో మొదటి బహుమతి అందుకున్న నవోదయ యువజన సంఘం యువకులు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్

నవాబు పేట్ మండల పరిధిలోని ఎకమామిడి గ్రామంలో ,జనవరి 26, 76.గణతంత్ర దినోత్సవ సందర్భంగా సందర్భంగా గ్రామంలో క్రికెట్ టోర్న మెంట్ నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ ఎక్మామిడి గ్రామంలో క్రికెటర్ టవర్నమెంట్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని అదేవిధంగా 6 టీములు ఓరాహోరీగా తలపడి మ్యాచ్ని ఆడడం జరిగిందని పేర్కొన్నారు ఈ మ్యాచ్లో నవోదయ యువజన సంఘానికి చెందిన యువకులు ఎంతో కష్టపడి ఆడి బహుమతిని అందుకోవడం చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు యువత ఇలాంటి క్రీడల్లో ముం దుండాలని ఆయన కొనియాడారు యువతకు కావల సిన విధంగా పూర్తి సహాయ సహకారాలు నవోదయ యువజన సంఘం నుంచి ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, డీలర్ శ్రీనివాస్. ఎల్లకొండ విజయ్ కుమార్. బేకరి మధుకర్, ముక్కు కుమార్, గడ్డం రాజేందర్, రామకృష్ణ, మొగులు జాల శ్యామ్, అరుణ్, డి విజయ్ కుమార్, చాకలి మురళి, నాని, బబ్లు, రాఘవేందర్, సాయి, శివ, యువకులు పాల్గొన్నారు.

## వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి సహకరించిన తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

గత బిఆర్ఎస్ నాలుగేళ్ల సమయంలో కొందరి స్వార్థంతో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. నాడు రాజకీయాలు తప్ప అభివృద్ధికి సహకరించలేదు. ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ శాసన సభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ మున్సిపల్ అభి వృద్ధికి రూ.80 కోట్లు మంజూరు అయ్యాయి అందుకు. వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. నేటితో ఐదేళ్ల తన చైర్ పర్సన్ పదవి కాలం విజయవంతంగా పూర్తవుతున్న సందర్భంగా చైర్ పర్సన్ మున్సిపల్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఉన్న ఐదేళ్ల పాటు నాకు సహకరించి.. వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి సహకరించిన జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కౌన్సి లర్లకు, కో ఆప్షన్ సభ్యులకు, మున్సిపల్ అధికారు లకు, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు ముఖ్యంగా వికారాబాద్ పట్టణ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా గత బిఆర్ఎస్ పాలనలో కొందరు నాయకులు తమ స్వార్థం కోసం రాజకీయాలు చేసి అనేక ఇబ్బందులకు గురి చేశారు. చైర్ పర్సన్‌గా ప్రజలకు సేవ చేయాలని ఎంతో ఆశతో వచ్చిన నన్ను అనేక ఇబ్బందులకు గురి చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారం తోనే రూ.119 కోట్లు నిధులతో వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగింది. అలాగే వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి నాకు పూర్తి సహకారం అం దించిన మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం పైన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జిల్లా ఎస్పీ. కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాల యం పైన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు సిబ్బందికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాం క్షిస్తూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు. మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు,ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ .టివి.హనుమంత్ రావు ,ఏఓ జోతిర్మని , వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ , డిసిఆర్బి డిఎస్పి జానయ్య , ఏఆర్ డిఎస్పి వీరేష్ , ఏఆర్ డిఎస్పి వీరేశ్ , డిఎస్బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు ,ఆర్ఐ అంజాత్ పాషా , కమ్యునికేషన్ ఇన్స్పెక్టర్ టి.శ్రీను , తదితరులు పాల్గొనడం జరిగింది.

## దత్తాత్రేయ నగర్ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



హయత్ నగర్ నీలగిరి వార్త జనవరి 26):

గణతంత్ర దినోత్సవ వేడుకలను హయత్ నగర్ డివిజన్ లోని దత్తాత్రేయ నగర్ కాలనీలో కాలనీ అధ్యక్షులు డి. రమేష్ అధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధ్యక్షులు రమేశ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి, ఉ పాధ్యక్షుడు టీ .శోభన్, కోశాధికారి బి. కిరణ్ కుమార్, మరియు కాలనీ కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజాపూర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



తుర్కయంజాల్ నీలగిరి వార్త (జనవరి26):

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామంలో వివిధ కాలనీలలో జాతీయ పతకావిష్కరణ చేసిన తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ గుండ్లపలి హరిత ధనరాజ్ గౌడ్ .జెండా ఆవిష్కరణ అనంతరం సాయినాథ్ కాలనీ, శ్రీరంగాపురం కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తుర్క యంజాల్ మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ పాషా, వివిధ కాలనీ అధ్యక్షులు ,కార్యదర్శులు కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నీరుకుళ్ళలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి జనవరి 26 నీలగిరి వార్త

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలలో కార్యదర్శి జితేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీఎస్ఎస్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు మాజీ సర్పంచ్ సంగీత మహేందర్ పిఎసిఎస్ డైరెక్టర్ సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్ ఉడుత రాజేందర్ మాజీ ఉపసర్పంచ్ మానగాని సాంబ మూర్తి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగు కీర్తి జాతీయ పురస్కారం అందుకన్న ప్రముఖ గాయకుడు స్వరశ్రీ డా. పెట్లు కొండల్‌రావు




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఇటీవల విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక సంస్థ తరుపు నుంచి సి ఈ ఓ కత్తి మండ ప్రతాప్ కుమార్ చేతుల మీదుగా తెలుగు కళల పరిరక్షణకు అభినంది. స్తూ తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం లభించిందని హైదారాబాద్ కు చెందిన ప్రముఖ గాయకుడు సంఘ సేవా కార్యకర్త స్వరశ్రీ డా. పెట్లు కొండల్ రావు తెలిపారు.ఇక నుంచి నాకు మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు.




హయత్ నగర్ నీలగిరి వార్త

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అదివారం హయత్ నగర్ ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ దన్వంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు సరళ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను 124 డివిజన్ జయానగర్ కాలనీలోని తమ ఆఫీసు నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్తూర్ నవీన్ కుమార్, యాదగిరి గౌడ్, విష్ణుమూర్తి, రాయుడు , రమేష్, అరుణ్, మధు, అమర్, యశ్వంత్, ఎల్లాజీ, కిషోర్, సంధ్య, ప్రసూన, గాయత్రి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల బూత్ అధ్యక్షులు బూత్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నవాబ్ పేట్ మండల కేంద్రంలో బూత్ అధ్యక్షులు బూత్ కార్యాలయం దగ్గర పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు వీరవసంత్,శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి సారా జగన్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,మండల సోషల్ మీడియా కన్వీనర్ శివప్రభూ,నర్సింలు,లక్ష్మణ్,మహేందర్ రెడ్డి,విజయ్,ఆంజనేయులు,శ్రీకాంత్,నరేందర్,మాణిక్యం,యశ్వంత్,సంపత్,మురళీ,వెంకట్,చిన్న ,వివిధ గ్రామాల ప్రజలు,పాఠశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది...

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కూకట్ పల్లి జనవరి 26 నీలగిరి వార్త

నడికుడ మండలం నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ చైర్మన్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు స్కూల్ పిల్లలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు, యూత్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి జాతీయ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను అలాగే మనం పొందుతున్న హక్కులను వివరించే సందర్భంగా నిర్వహించే గణతంత్ర వేడుకలను అందరు ఎంతో ఘనంగా నిర్వహించుకోవాలని అతిపెద్ద రాజ్యాంగ మన భారత రాజ్యాంగం ప్రసిద్ధి చెందిందని సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 26..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాల్లోనే అత్యున్నతమైనదని అది ప్రపంచ దేశాల్లో భారతదేశానికి గొప్ప ప్రజాస్వామ్య దేశంగా పేరు తీసుకు వచ్చినదని, ఎందరో స్వాతంత్ర పోరాట యోధుల త్యాగ ఫలితమే మనం ఈరోజు అనుభవిస్తున్న స్వేచ్ఛ జీవితం అని దాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. సంఘ కార్యదర్శి బుల్లెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులు హక్కులతో పాటు విధులు బాధ్యత తో నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడంలో ఉద్యోగుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, ఆయుష్ ప్రకాష్ ,వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, శ్రీధర్ సింగ్,కరణ్ సింగ్, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, ఏలూరి హరికృష్ణ కోనార్, జాయింట్ సెక్రటరీ విమెన్ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్ , అశ్లాం ,రవిచంద్ర ,సయ్యద్ రహీం ,ఖమ్మం నగర శాఖ కమిటీ అధ్యక్షులు రమణా యాదవ్, శంకర్,వీరేష్, ముఖిత్ ,మన్మధరావు, డైటీషియన్ మేరీ, ఈశ్వర్, రాజకుమార్ విజయకుమార్ ఖమ్మం రూరల్ యూనిట్ కార్యదర్శి లింగమూర్తి, కార్యవర్గ సభ్యులు ఈవూరి రవిచంద్ర, నెల్లూరు విజయ, రుక్మారావు మన్మధరావు, రాజ్ కుమార్, భరత్ రెడ్డి వెంకట్రావు, రామారావు , రమేష్ ,సునీల్ నాయక్,అరుణ, సరిత,,సందీప్, రామకృష్ణ రమేష్ శ్రీనివాస్, నాగేశ్వరరావు నరేష్ రమేష్ ,రాజలింగం, నరసయ్య ధారవత్ శ్రీను రామకృష్ణ, గోపయ్య,మౌనిక, రంగారావు బీబు సాహెబ్,నరసింహ రావు అనిత,రమణి, సరిత, కవిత అలీ తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ

ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో జనవరి 26నగరం :

టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ వద్ద ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, యూనియన్ నగర కమిటీ అధ్యక్షుడు మైస పాపారావు కొబ్బరికాయలు కొట్టి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ్ నారాయణ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవడం విచారకరం అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఖమ్మంలో రెండు దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ వేడుకలలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, యూనియన్ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, మహేందర్, భూపాల్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, మొయినుద్దీన్, జనార్ధన చారి, ఏలూరు వేణుగోపాల్ రావు, పసుపులేటి సత్యనారాయణ, మేడి రమేష్, కళ్యాణ్, సబ్ ఎడిటర్ కొమ్మినేని ప్రసాదరావు, అప్పారావు, సురేష్, నాగేశ్వరరావు, మధులత తదితరులు పాల్గొన్నారు.

## కుంట్లూర్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల బాలికల హస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్య

### హాస్టల్ లో ఊరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి ని సౌమ్య ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని



హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 26):

తెలంగాణ గిరిజన రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బిపిసి చదుతున్న ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ,ఘటన ఆదివారం సాయంత్రం హయత్ నగర్ పోలీసు స్టేషను పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాలకు వెళ్లితే నాగర్ కర్నూల్ జిల్లా,అంబగిరి ,కొండనాగులకు చెందిన ఉడతనూరి శివశంకర్ కూతురు సౌమ్య( 17) రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం పరిధి కుంట్లూర్ లోని తెలంగాణ గిరిజన రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బిపిసి చదువుతున్న సౌమ్య ,కుంట్లూరులోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలో.విద్యార్థి నీలు అందరూ భోజనానికి వెళ్లగా, తరగతి గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది, వెంటనే హాస్టల్ వార్డెన్ ఆమెను వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించామని, మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, విచారణ జరుపుతున్నామని హయత్ నగర్ పోలీసులు తెలిపారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సేవలు : జిల్లా కలెక్టర్

### గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోజనవరి -26:



జిల్లా ప్రజల సంక్షేమం, అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమలవుతుందని, ఎవరూ ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 66 కోట్లతో చేపట్టిన మంచు కొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులు ఉగాది నాటికి పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 20 స్త్రీ టీ స్టాల్స్, 4 మిల్క్ పార్లర్, 56 పాడి పశువుల యూనిట్ లు, 1260 బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, 9177 మైక్రో ఎంటర్ ప్రైజెస్, ఒక అమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేశామని, మధిర లో ప్రత్యేకంగా ఇందిరామహిళా డెయిరీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధికి నిర్మాణాత్మకమైన రీతిలో సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. రైతు, డాక్టర్, పోలీసు, సైనిక సేవలను చక్కగా ఆవిష్కరిస్తూ కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ బాల, బాలికలు చేసిన సాంస్కృతిక ప్రదర్శన విశిష్టంగా ఆకట్టుకున్నది.

స్వాతంత్ర్య సమరయోధులను గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా జిల్లా కలెక్టర్, సీపీతో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, ఫారెస్ట్ బీట్ అధికారులకు ప్రశంసా పత్రాలు, క్యాష్ అవార్డులను అందజేశారు. అనంతరం జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోజనుల సంక్షేమం, విద్య, గృహ నిర్మాణం, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, టి.జి. ఎన్.పి.డి.సి.ఎల్., అటవీ శాఖ, నగరపాలక సంస్థ- మెప్మా, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థల స్టాల్ లను సందర్శించి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపిపు నరేష్ కుమార్, ప్రసాద్ రావు, ట్రైనీ ఎస్పీ , డి.ఆర్.ఓ. ఎం. రాజేశ్వరి, ఏసిపిలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో జనవరి- 26:



ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా ఉద్యోగులు కలిసి కట్టుగా పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత దేశం రాజ్యాంగాన్ని రచించుకొని 26 జనవరి 1950 అమలులోకి తెచ్చుకొని ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా రూపుదిద్దుకుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు అందరు కలిసికట్టుగా పని చేయాలని, ఇటీవల సెప్టెంబర్ నెలలో కురిసిన అతి భారీ వర్షాల వల్ల వచ్చిన మున్నేరు వరదల్లో అధికారులు అద్భుతంగా పని చేసి సాధారణ పరిస్థితికి తీసుకొని రావడంలో సఫలీకృతమయ్యారని, వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్క అధికారికి, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలైన నాలుగు కొత్త పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీతో పాటు రెండు లక్షల రైతుల రుణమాఫీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలు, మహాలక్ష్మి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా , గృహ జ్యోతి ఇటువంటి పథకాలు అర్హులందరికీ చేరాలని, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలు ఆర్థికంగా ఎదిగే దిశగా దోహదపడుతూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బల్దియాలో ఘనంగా గణతంత్ర వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



76వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని జీడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ శ్రీమతి గుండు సుధారాణితో కలసి డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బంది కి మేయర్ తో కలసి కమిషనర్ ప్రశంసా పత్రాల అందజేశారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన కార్పొరేటర్లు, బల్దియా ఉద్యోగులకు వారు బహుమతుల ప్రధానం చేశారు.డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ షమీం కార్పొరేటర్లు దేవరకొండ విజయ లక్ష్మి పల్లం పద్మ ముష్కమల్ల అరుణ గుండు చందన రమా తేజస్వి అరుణ కుమారి బసవరాజు శిరీష ఇమ్మడి లోహిత మరుపల్ల రవి దిడ్డి కుమారస్వామి నల్లా స్వరూప రాణి చింతాకుల అనిల్ కుమార్ జన్ను శిభారాణి అరుణ విక్టర్ బల్దియా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన నగర ప్రజలకు, స్వాతంత్ర్య సమర యోధులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ఉద్యోగులకు, పాత్రికేయులకు ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నేడు జాతి, కుల, మత, వర్గ ప్రాంతాలకు అతీతంగా గ్రామ, గ్రామాన జాతీయ యావత్తూ మువ్వన్నెల జెండాను సగర్వంగా ఎగురవేసే శుభదినం.భారత దేశపౌరులు స్వేచ్ఛా సమానత్వం పెంపొందించుటకు ఎందరో మహనీయులు భారత స్వాతంత్రోద్యమంలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి స్వరాజ్యాన్ని సాధించారు. త్యాగాల పునాదులపై సాధించుకున్న స్వాతంత్ర్యంకు అసలైన సార్ధకత చేకూర్చేందుకు మహనీయుల ఆశలు, ఆశయాలు నెరవేర్చేందుకు బడుగు బలహీన వర్గాల జీవితాల్లో అభివృద్ధి, ఆనందపు వెలుగులు నింపేందుకు, దేశాన్ని ఏక తాటిపై ఉంచేందుకు, స్వరాజ్యం సాధనే లక్ష్యంగా దేశం కోసం రాజ్యాంగాన్ని రూపొందించుకొని అమలు పర్చుకున్న శుభదినం నేడు. స్వాతంత్ర్య పోరాట అమర వీరులకు, భారత రాజ్యాంగ రూపకర్తలకు ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే, సమగ్ర కుటుంబ సర్వే, ఇందిరమ్మ ఇళ్ల సర్వే, ప్రతిష్టాత్మకంగా నేటి నుండి అమలు చేస్తున్న నాలుగు పథకాల సర్వేను గౌరవ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్ల సహకారంతో విజయంతం చేసిన అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు.

## గణతంత్ర వైభవం...త్రివర్ణ శోభితం



హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 26):

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హయత్ నగర్ తహసీల్దారు కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకావిష్కరణ చేసిన తహసీల్దారు జానకి,ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నర్సింహ్మా, రమేష్, ఏఎస్ ఓ గాయత్రి ,సీనియర్ అసిస్టెంట్ శ్వేత, జూనియర్ అసిస్టెంట్లుశ్రీలత ,స్వర్ణలత,వీరన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హయత్ నగర్ ఠాణాలో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



హయత్ నగర్ నీలగిరి వార్త (అగస్టు 15):

భారతదేశ 76వ, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హయత్ నగర్ ఠాణాలో త్రివర్ణ పతాకావిష్కరణ చేసిన సిఐ పి.నాగరాజు గౌడ్. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఏ ఎస్ఐలు, కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్ నీలగిరి వార్త (జనవరి 26):



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ అధ్వర్యంలో ఆదివారం గాంధీభవన్ నుండి అమరవీరుల స్తూపం వరకు సంవిధాన్ బచావో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మహిళా జనరల్ సెక్రటరీ స్వర్ణ గౌడ్, రేణుకా, శంకుతల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అట్ట హాసంగా జాతీయ పతాక ఆవిష్కరణ

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 26



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా %ఖఔజీ (ుజీఖీ%) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, హౌసింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ రామ్ శెట్టి విజేత పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సాయి మెరిట్ హై స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ముదిగొండ నీలగిరి వార్త జనవరి 26.

ముదిగొండ మండల పరిధిలోని సాయి మెరి ట్ హైస్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెరిట్ విద్యాసంస్థల అధినేత కందుల శంకరయ్య హాజరై గణతంత్ర దినోత్సవ జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ మరియు రాజ్యాంగ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించాన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 27వ డివిజన్లో వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ హెడ్ పోస్ట్ ఆఫీస్ వరంగల్ సర్కిల్ యందు ఆటో యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి పండ్లు సీట్ల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగ నిలపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పాత్ర గణనీయంగా ఉంటుందాన్నారు, చెప్పుకోడానికి ఆటో కార్మికులైన వారికి దేశం పైన ఉన్న భక్తికి ప్రేమానురాగాలకి వారు నిర్వహించే ఈ కార్యక్రమాలు ఉదాహరణగా చెప్పుకోవచ్చని వీరిని ప్రతి ఒక్క భారత పౌరుడు ఆదర్శంగా తీసుకొని దేశం పైన దేశ ప్రజల పైన సోదర భావంతో మెలగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో,చెలుకల రాజు, చెమ్మలసాగర్, బిక్షపతి, రమేష్, నలిగొండ గోపి, రమణ, రంజిత్, ప్రభాకర్, సలీం, కరుణాకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మంచుకొండ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ పనులన పరిశీలన



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోజనవరి - 26

రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న మంచుకొండ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా గ్రామం వద్ద ఆదివారం పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి, స్థానిక రైతులతో మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. కొత్త పనులను చేపట్టి ప్రతీ ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రైతులు సహాకారం ఇచ్చి పైప్ లైన్ వేయడానికి ఎంత త్వరగా ముందుకు వస్తే రాబోయే వానా కాలం పంట సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఖమ్మం - వరంగల్ మామునూరు హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎంజిఎంలో చికిత్స పొందుతున్న క్షతగ్రాత్రులను మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. ఎంజిఎంలోని వేర్వేరు వార్డుల్లో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. వారి కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చారు. వారు తిరిగి పూర్తిగా కోలుకునేంత వరకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని మంత్రి వారికి భరోసా ఇచ్చారు. తక్షణావసరాల కోసం వారికి కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను మంత్రి సురేఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ మద్యం మత్తులో భారీ వాహనం నడుపుతుండటంతో అది అదుపు తప్పి ఆటోలో వెళ్తున్న వారి పై పడటంతో ప్రమాదం జరిగినట్లుగా అధికారులు మంత్రికి తెలిపారు. ఈ దుర్ఘటనలో నలుగురు ప్రమాదస్థలంలోనే మరణించగా, ఇద్దరు గాయాలతో ఎంజిఎం లో చేరినట్లుగా వివరించారు.మృతుల కుటుంబాలను మంత్రి సురేఖ ఓదార్చారు. వారికి ప్రభుత్వం పరంగా అన్ని విధాల సహాయ, సహకారాలను అందిస్తామని మంత్రి అభయమిచ్చారు. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం పరంగా దక్కాల్సిన ప్రయోజనాలను అందించి, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని మంత్రి సురేఖ సూచించారు. మంత్రి వెంట వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారద పలు శాఖలకు చెందిన అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులున్నారు.

# ఘనంగా 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.**

**పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన మంద కృష్ణ మాదిగ కి అభినందనలు.**

స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.




స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 76వ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని పాటిస్తూ దేశ సమగ్రతను కాపాడటానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోడ్పడుతోందని అన్నారు. దేశ ప్రజలందరి ఆకాంక్షలను, హక్కులను రాజ్యాంగం ప్రతింభిస్తుందని అలాంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం దేశ పౌరులుగా ప్రతీ ఒక్కరిపై ఉందని సూచించారు. అనేక సవాళ్లను ఎదుర్కొని నిలబడిన రాజ్యాంగంపై దేశ ప్రజలకు ఎనలేని గౌరవం ఉందని అన్నారు. కొంత మంది రాజకీయ నాయకులు, పార్టీలు స్వార్థ రాజకీయాల కోసం రాజ్యాంగాన్ని కాలరాసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. సెక్యులరిజం పేరుతో రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రయత్నం, ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే విధంగా కులాల పేరుతో, మతాల పేరుతో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. దీనిని ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనలని కాపాడుతుందని కావున రాజ్యాంగాన్ని మనందరం కాపాడుకుందామని పిలుపునిచ్చారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగకు అభినందనలు.సామాజిక ఉద్యమకారుడు, గత 30ఏళ్లుగా షెడ్యూల్ కులాల వర్గీకరణకు ఎమ్మార్పిఎస్ ను స్థాపించి షెడ్యూల్ కూలాల అభివృద్ధికి పోరాడుతున్న మంద కృష్ణ మాదిగ కి పద్మశ్రీ పురస్కారం రావడం మాదిగలకు, మాదిగ ఉప కులాలకు దక్కిన గౌరవం అని అన్నారు. ఈసందర్భంగా మంద కృష్ణ మాదిగ కి అభినందనలు తెలిపారు.
రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఇందిరమ్మ పేరు పెడితే నిధులు ఇవ్వమని అంటున్న బండి సంజయ్ తెలంగాణ నీ అయ్యా జాగీర్ కాదని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ లో ప్రెస్ మీట్లు పెట్టి రాష్ట్ర ప్రభుత్వపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నాడనీ విమర్శించారు. కిషన్ రెడ్డి కి తెలంగాణపై నిజంగా ప్రేమ ఉంటే పదివేల కోట్లు పెట్టుబడులు తీసుకురావాలని సవాల్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పైనుంచి ఏమీ ఊడిపడలేదని అన్ని రాష్ట్రాలు కలిస్తేనే కేంద్ర ప్రభుత్వమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం మీ దయాదాక్షిన్యాల మీద ఏమీ ఆధారపడలేదని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే పన్నులు రాష్ట్రానికి ఇస్తే చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అర్ధరాత్రి నుంచి అకౌంట్లలోకి భరోసా డబ్బులు

నీలగిరి వార్త ప్రతినిధి



Mokalla sateesh

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతుభరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించిన సాయం బెనిఫిట్ పై లబ్ధిదారులైన రైతులు, భూమిలేని కూలీలలో ఉత్కంఠ నెలకొంది తమకు ప్రభుత్వం నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహాయం ఎప్పుడు అందుతుందోనని వారు ఆసక్తిగా ఎదురుచూపులు పడుతున్నారు. ఆ పథకాల డబ్బులు లబ్ధిదారుల అకౌంట్స్ లోకి అర్ధరాత్రి నుంచి జమ అవుతాయని అధికారు చెబుత్నున్నారు రైతు భరోసా కింద పంట సాగు చేస్తున్న అన్నదాతలకు ఎకరాకు రూ. 6వేలు అకౌంట్లలో జమ కానున్నాయి. అలాగే ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు కూడా రూ. 6వేలను అకౌంట్లలో వేయనున్నారు. నేడు ఆదివారం సెలవు కావడంతో అర్ధరాత్రి 12 గంటల తర్వాత లబ్దిదారుల ఖాతాల్లో డబ్బు జమ కానున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సీజన్ నుంచి ఎకరాకు రూ. 6 వేల చొప్పున ఏడాదికి రూ. 12 వేలు రైతు భరోసా కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గతంలో మాదిరిగానే తొలి రోజు ఎకరంలోపు, ఆ తర్వాత ఎంకరంన్నర, రెండెకరాలు ఇలా విడతల వారీగా 'ఈ కుబేర్' విధానం ద్వారా ఖాతాల్లో నగదు జమఅవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు ఆదివారం ఒకేసారి ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీ పథకాలను లాంచనంగా ప్రారంభించింది. పథకాల లబ్ధి కోసం లక్షల్లో దరఖాస్తులు వచ్చినందున రేపటి నుంచి మార్చి వరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగించనుంది. ఈ నాలుగు పథకాలు ఆదివారం ప్రతి మండలంలో ఒక గ్రామంలో నూరు శాతం అమలు చేస్తారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా సహాయం, భూమిలేని నిరుపేదలకూ, ఉపాధి హామీ పథకంలో 20 రోజులపాటు పనిచేసిన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహాయం అందించనుంది కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందడం, గతంలో బ్యాంక్ ఖాతా నంబరు, ఐఎఫ్ఎస్సీ కోడ్ తప్పుపడటం, ఖాతా నిర్వహణ లేకపోవడం వంటి సమస్యలను సరిచేసుకొనేం దుకు అవవసరమైన పత్రాలను క్లస్టర్ వ్యవసాయ విస్తరణా ధికారుల వద్ద సమర్పించేందుకు ఈ నెలాఖరు వరకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఈ వివరాలను పరి శీలించి అర్హులకు పెట్టుబడి సాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే ఇటీవలే రాష్ట్రంలో గ్రామాల వారీగా చేపట్టిన సర్వేలో నంబర్ల వారీగా గుర్తించిన సాగుకు పనికిరాని భూముల విస్తీర్ణం వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు పోర్టల్ నుంచి తీసివేస్తున్నారు తహశీల్దార్లు, సీసీఎల్ఏకు చెందిన జాబితాల్లోనూ ఈ వివరాలు పొందుపరుస్తున్నారు. కేవలం సేద్యం చేయడం లేదని మాత్రమే జాబితాలో పేర్కొంటారు కానీ పట్టా భూముల వివరాల్లో ఎలాంటి తేడాలు ఉండవు. ఒకే సర్వే నంబరులో కొంత సాగుయోగ్యమైనది, మరికొంత సాగుకు యోగ్యం కాని భూమి ఉన్నప్పుడు ఆ వివరాలను తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు విభజిస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో ఈ పని పూర్తి చేసి రైతులకు రైతు భరోసా పంపిణి చేపడుతారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కారేపల్లి నీలగిరి వార్త ప్రతినిధి సుమంత్



ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గేటు రేలకాయలపల్లి మూడు తండా గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా అజ్మీర మోహన్ ప్రెస్ రిపోర్టర్ మాట్లాడుతూ అసలు రిపబ్లిక్‌డేను జనవరి 26నే ఎందుకు జరుపుకోవాలి అనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం చాలా మందికి తెలియదు దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించింది.. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటామని చెప్పారు అదేవిధంగా జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం -1935 పూర్తిగా రద్దయ్యింది. ఆ రోజున భారత్ సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. కొన్నేళ్ల తర్వాత లౌకిక అనే పదం వచ్చి చేరింది. బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటుచేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నికోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అంబేద్కర్ ఛైర్మన్‌గా నియమించారు అన్నీ చెపుకోవచ్చారు.
ముఖ్య విషయాలు:-
ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం మూడు తండ గ్రామంలో కనీసం అంగన్వాడి కేంద్రం లేక అంగన్వాడి టీచర్ మూడు విజయ ఇరాయి కి ఒక గది ఏర్పాటుచేసి అంగనవాడి కేంద్రంగా కొనసాగిస్తుంది మాన అంగన్వాడి కేంద్రం నిర్మించడానికి స్థల దాతలుగా మన ఊర్లో ఎవరైనా ఒకరు మీయొక్క పెద్ద మనసుతో ఆలోచించి స్థల దాతలుగా ముందుకు రావాలని అన్నారు మన గ్రామంలో అంగన్ వాడి కేంద్రం సాంక్షన్ లో ఉంది అని అన్నారు అలాగే మన గ్రామంలో అంగన్ వాడి కేంద్రం తరపున ఒక కమిటీ ఏర్పాటు చేసి పిల్లల భవిష్యత్తుకు అనుగుణంగా అంగన్వాడి కేంద్రం అభివృద్ధి పనులు చేద్దాం అలాగే ప్రతినెల ఐదో తారీఖున కమిటీ నెంబర్స్ సమావేశమై పిల్లల భవిష్యత్తు అనుగుణంగా అభివృద్ధి పనులు ఒక ప్రణాళిక ప్రకారంగా నడిపేద్దామని ముడ్ విజయ అన్నారు అంగన్వాడి కేంద్రం తరపున పిల్లలకు విజయ మేడం పిల్లలకు ఆటల పోటీలు బహుమతులు ఇవ్వడం జరిగింది పోటీలలో అజ్మీర తనుశ్రీ మొదటి స్థానంలో రాగా మూడు వెన్నెల రెండవ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు అజ్మీర జేత్రం .మూడు వీరస్వామి. అజ్మీరా మంగీలాల్. బానోతు భద్రు. మూడు భాద్రుతో గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

హనుమకొండ నీలగిరి వార్త.



భారత దేశ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం హన్మకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ జాతీయ జెండా ఎగురవేశారు. ఈయొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పులి సర్రోత్తం రెడ్డి, గుజ్జ సత్యనారయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్ రెడ్డి, జిల్లా నాయకులు ఆకుల శ్రీకాంత్ పటేల్, గురిజాల శ్రీరాం రెడ్డి , ముత్యాల శ్రీనివాస్, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, తోపుచేర్ల మధుసూదన్ రావు, సంద్ర మధు, మలోతూ తిరుపతి నాయక్, కొండెం రవీందర్ రెడ్డి, చల్లా జైపాల్ రెడ్డి, పెద్ది మహేందర్ రెడ్డి, మాలోతు నాను నాయక్, కందగట్ల సత్యనారయణ, గొట్టిముక్కల రాంబాబు, శివ ప్రసాద్, సంపత్ రెడ్డి, రేణుకుంట్ల కళ్యాణ్, గందసిరి శ్రీకాంత్,ప్రసాద్, అడేపు రాజు, తిరుపతి రెడ్డి, రఘు, హరీష్, రవి నాయక్, వెంకట్, వాణి వద్దీరాజు, మునిగల పద్మ, ధనలక్ష్మి, మండల/డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతు మొదటగా ప్రజలందరికి 76వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రోజు భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు భారతదేశ పాలన యొక్క పవిత్ర గ్రంథాన్ని రూపొందించిన బాబాసాహెబ్ డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ దార్శనిక కృషికి నేను హృదయపూర్వక నివాళులర్పిస్తున్నాను అని, భారత గణతంత్ర రాజ్య ఆవిర్భవానికి కారణమైన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన సమయమిది. భారతీయుల ఆశల, ఆకాంక్షలకు ప్రతీకైనా మన రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా, సమానత్వం, ప్రజాస్వామ్య విలువులకు కట్టుబడి ఉంటామనీ,ఈ గౌరవప్రదమైన రోజున, మన రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రజాస్వామ్య నైతికతని నిలబెట్టుకుంటామని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృధి చెందుతున్న విక్షిత్ భారత్‌కు సహకారం అందిస్తామని మనమందరం సమిష్టిగా ప్రతిజ్ఞ చేద్దాం అని అన్నారు.

# రాష్ట్ర ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

**అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తాం.**

**ఇది నిరంతర ప్రక్రియ.**

**భూమి ఉన్న రైతులకు రైతు భరోసా పథకం.**

**భూమి లేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి 12000 నగదు.**

**వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




హసన్ పర్తి మండలం, పెంబర్తి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రెషన్ కార్డులు, మరియు ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండాసురేఖ, ఎమ్మెల్యే లు కె.ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేతల ప్రభుత్వమని మాటల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపిస్తూ ఈరోజు నాలుగు పథకాలను ప్రారంభించుకున్నామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యగారు స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ఈ పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ నియంతృత్వ పాలన నుండి విముక్తి పొందిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమ పథకాలను అందుకుంటున్నారని తెలిపారు. గత పదేళ్ల క్రితం కాంగ్రెస్ పాలనలో లోనే ఇందిరమ్మ ఇండ్లను అందుకున్న ప్రజలు ఇప్పుడు మళ్ళీ 10 ఏళ్ల తర్వాత రేవంత్ రెడ్డి సర్కార్ పాలనలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందుతున్నాయని పేర్కొన్నారు. భూమి ఉన్న రైతులకు రైతు భరోసా పథకం అమలు చేస్తుండడంతో భూమి లేని నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి 12000 నగదు అందజేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుంటే అది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు విమర్శిలు చేస్తూ, అసత్య ప్రచారాలను చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మొద్దని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి జరుగుతుందని, నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. అసాధ్యం అనుకున్న రైతు రుణమాఫీ సుసాధ్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతు సంక్షేమంతో పాటు నిరుద్యోగులకు 56 వేల ఉద్యోగాలు అందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణారావు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ విద్యాలయంకు బెంచీలను అందజేసిన లయన్స్ క్లబ్



ఖమ్మం, నీలగిరి వార్త జనవరి 25:

నగరంలోని రామకృష్ణ విద్యాలయం విద్యార్థులకు అవసరమైన డస్క్ టాప్ బెంచీలను ఖమ్మం లయన్స్ క్లబ్ అందజేసింది. ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు కమిటీ సభ్యులతో కలిసి గణతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం రామకృష్ణ విద్యాలయం కు వెళ్లి అక్కడ విద్యార్థులకు దాదాపు 80 వేల రూపాయలు విలువచేసే డస్క్ టాప్ బెంచీలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కమిటీ సభ్యులు గోవిందరావు, పీడీజీ లయన్ డాక్టర్ రాఘవరెడ్డి, డాక్టర్ ఆర్ సి లయన్ డీపీసీ రావ్, లయన్ మల్లికార్జునరావు, విశ్వేశరావు, వెంకటేశ్వరావు, గోవర్ధన్ , వెంకయ్య, అవోపా కృష్ణమూర్తి, కృష్ణమూర్తి, నోవెల్ నమోద్, జయప్రకాశ్, పెనుగొండ శ్రీనివాసరావు, విద్యాలయం ప్రిన్సిపాల్ సంతోష్ కృష్ణ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంస పత్రాలు స్వీకరించిన బల్దియా అధికారులు

**హన్మకొండ వరంగల్ జిల్లా కలెక్టర్‌ల చేతుల మీదుగా స్వీకరణ**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

26 జనవరి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా పరిధిలోని పెరెడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో,వరంగల్ జిల్లా పరిధి ఖిలా వరంగల్ కుష్ మహల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా కలెక్టర్లు పి ప్రావీణ్య డా.సత్య శారదా చేతుల మీదుగా బల్దియా కు చెందిన అధికారులు ఆదివారం ప్రశంసా పత్రాలు స్వీకరించారు.హనుమకొండ లోని పెరేడ్ గ్రౌండ్లో లో ప్రశంసా పత్రాలు స్వీకరించిన అధికారులుబల్దియా అదనపు కమిషనర్ జోనా,ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజారెడ్డి,హార్టికల్చర్ అధికారి రమేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి,వరంగల్ జిల్లా లో ప్రశంసా పత్రాలు స్వీకరించిన అధికారులు కాశీబుగ్గ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్,ఈ ఈ శ్రీనివాస్,సూపరింటెంట్ దేవేందర్, టి పి ఎస్ శ్రీకాంత్ ఏ ఈ లు,రాగి శ్రీకాంత్, సంతోష్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ లు,గోల్కొండ శ్రీనివాస్, సంపత్ రెడ్డి.

# వరంగల్ నగరంలో త్రివర్ణ పతాకంతో బైకు ర్యాలీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటి చెప్పాలని వరంగల్ మార్వాడి సంఘ నాయకులు రాజేష్ ఉపాధ్యాయ యువతకు పిలుపునిచ్చారు. 76వ గణ స్వాతంత్ర వేడుకలు పురస్కరించుకొని వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా, పోచంమైదాన్, ఎంజీఎం సర్కిల్, బట్టల బజార్ ఫ్లైఓవర్ మీదిగా అండర్ బ్రిడ్జి వరకు అభిషేక్ నాగల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర భాగంగా జాతీయ జెండా ప్రదర్శిస్తూ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ తిరంగా యాత్రలో పెద్ద ఎత్తున యువత, వివిధ వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో మన దేశభక్తిని చాటి చెప్పాలని వరంగల్ నగరంలో మొట్టమొదటిసారిగా వరంగల్ హనుమకొండ కాజీపేట ప్రాంతాలలోని అందరం కలిసి తిరంగా యాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్ కేసనపల్లి కైలాష్ కొలోరియా విష్ణు సారడ తో పాటు మీద వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్యశారద.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఖమ్మం - వరంగల్ మామునూరు హైవే రోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. ఖమ్మం నుంచి ఐరన్ లోడ్ తో వరంగల్ వైపు వస్తున్న భారీ వాహనం అదుపుతప్పి అటువైపు వెళుతున్న రెండు ఆటో లపై పడడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా ఒక్కరూ ఎంజీఎం లో ఒక్కరూ చనిపోయారు. గాయపడ్డ ఇద్దరిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతులను స్వస్థలాలకు తరలించాలని.. నిమిత్తం 108 వాహనాల ద్వారా గాయపడ్డ వారిని మెరుగైన చికిత్స ఆ దించుటకు ఎంజిఎంకు పంపిస్తూ మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులని ఆదేశించారు. ట్రక్ డ్రైవర్ మద్యం త్రాగి డ్రైవ్ చేయడం కారణంగానే ప్రమాదం జరిగిందని, అతన్ని మామునూరు పోలీసుల కస్టడీలో అన్నారు. అనంతరం ఎంజీయంలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు. ఈ ఘటనా స్థలంలో సిపి అంబర్ కిషోర్జ ,డీసీపీ రవీందర్ , మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తాసిల్దార్ లో నాగేశ్వరరావు, ఇక్బాల్ ,ఆర్ అండ్ బి. ఈఈ జితేందర్ రెడ్డి ఎం. హెచ్.ఓ సాంబశివరావు తదితరులు ఉన్నారు.